విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 12 అక్టోబరు 2024 8 పేజీలు

బాలికలకు భరోసానిద్దాం

- ఆడపిల్లల భద్రత మనఅందరి బాధ్యత
- కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: బాలికలకు అన్ని విధాలా అండగా నిలవడంతోపాటు వారికి మంచి భవిష్యత్తును కల్పించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా గోడ ప్రతులను కలెక్టరు చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ బాలికలకు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా భరోసానివ్వాలని పిలుపునిచ్చారు. బాలికలకు అన్ని విధాలా అండగా నిలుస్తామని, వారికి మంచి భవిష్యత్తును కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం తరపున బాల బాలికలకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. బాలల హక్కులు, బాలికల సంరక్షణ సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. వారిపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. బాలికల సాధికారత కోసం అత్యంత శక్తివంతమైన సాధనాల్లో విద్య ఒకటని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని ఆరోగ్యవంతమైన జీవితాలను గడుపుతారన్నారు. చదువు వలన వివాహాన్ని ఆలస్యం చేసే అవకాశం ఉందని, తక్కువ పిల్లలను కలిగి ఉంటారని ఇది పేదరికం చక్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి సహాయ పడుతుందన్నారు. బాలికలకు రక్షణ కల్పించడంతోపాటు వారికి చక్కని చదువు, ఆరోగ్యం అందించాలని, వారి సంక్షేమానికి కృషి చేయాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి కోరారు. గోడ ప్రతులు ఆవిష్కరణ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా ఐసిడియస్ పిడి పి.సుజాత రాణి, జిల్లా చైల్డ్ సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, నోడల్ అధికారి పి.విజయలక్ష్మి, పివో ఐసి పి.మమతశ్రీ, సోషల్ వర్కరు పి.జేమ్స్, ఓఆర్‌డబ్ల్యూయస్ పి.వెంకటేష్, డిసి క్రాఫ్ ఎన్జీవో సి.హెచ్.జాన్సన్ కెనడి,జిల్లా ఐసిడియస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మతం పేరుతో రాజకీయాలు తగదు

సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం : దేశ ఐక్యతకు సమగ్రతకు అతిపెద్ద ప్రమాదాల్లో మతోన్మాదం ఒకటని దీనిని ప్రజలందరూ గమనించాలని నేటి పాలకులు మతం పేరుతో రాజకీయం చేస్తున్నారని దీనిపై సీపీఐ రాజకీయ సైద్ధాంతిక సాంస్కృతిక సామాజిక పోరాటం కొనసాగిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయిల్ ,క్లాత్ ,ఆర్టీసీ సెక్షన్ల సిపిఐ శాఖ సమావేశం బల్లిన రాము అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మధు మాట్లాడుతూ మతోన్మాదం అభివృద్ధి నిరోధకుల సృష్టి మిగతా 2లో..

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: సమాజంలో ఆడ, మగ తేడా లేదని అంతా సమానమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు.అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కలెక్టర్ బంగ్లాలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు బాలికలను, బాలికా సంరక్షణ కోసం పాటుపడుతున్న ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలకు విశిష్టమైన స్థానం ఉందన్నారు. నేటి మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. కేంద్ర, మిగతా 2లో

శ్రీ వైష్ణవి కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

విద్యార్థి సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-ఏలూరు: శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థి, యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. విజయవాడలో చికిత్స పొందుతున్న అచ్యుత్‌ను శుక్రవారం విద్యార్థి, యువజన సంఘాలు పరామర్శించాయి.బాధితుడికి ధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయి కుమార్, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ. రాజేష్, పిడిఎస్‌యు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు కాకి నాని, వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం జె.సి.ఎస్ కన్వీనర్ శివరావు. యువజన కాంగ్రెస్ నాయకులు రాయల సతీష్ మాట్లాడుతూ గత కొంతకాలంగా ఎన్.ఆర్ పేటలో గల ఎస్.వి.ఆర్. కె.శ్రీవైష్ణవి విద్యాసంస్థల కరస్పాండెంట్.పి మురళీమోహన్ ఆగడాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని అందుకు నిదర్శనమే అచ్యుత్ ఆత్మహత్య ప్రయత్నం అని నాయకులు విమర్శించారు. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సంబంధించి నాగార్జున, ఆంధ్ర యూనివర్సిటీ పరీక్షలకు సంబంధించి పెద్ద ఎత్తున మాస్ కాపీయింగ్ పాల్పడే సెంటర్ గా ఎస్.వి.ఆర్. కె.కళాశాలకి పేరు ఉందని వారు తెలిపారు. విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నంకి ప్రేరేపించిన కరస్పాండెంట్ పి. మురళీమోహన్ పైన ఇప్పటిదాకా కేసు నమోదు చేయకపోవ దం పట్ల పెద్ద ఎత్తున అనుమానాలు వస్తున్నాయని, తక్షణం మురళీమోహన్ పైన క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విజయ వాడ ఆసుపత్రిలో విద్యార్థి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడు తుంటే కనీసం ప్రభుత్వం నుంచి అధికారులు నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం, ముఖ్యంగా యాజమాన్యం ఇప్పటివరకు విద్యార్థి ఉన్నాడా లేదా అని కూడా మిగతా 2లో



శక్తికి ప్రతిరూపం మహిళ

కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - రాజానగరం : ధైర్య సాహసాలకు,శక్తికి ప్రతిరూపం మహిళ అని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన రాజానగరం లోని సీడీపీవో కార్యాలయంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కె.విజయ కుమారి పర్యవేక్షణలో సీడీపీవో టీ.నాగమణి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ప్రశాంతి తొలుత కొబ్బరి మొక్కను నాటారు. చిన్నారులు అమ్మవారి వేషధారణలు ధరించి అందర్నీ అలరించారు. కార్యక్రమంలో భాగంగా భేటీ బచావో భేటీ పడావోకి సంబంధించి గోడ పత్రికలను కలెక్టర్ ప్రశాంతితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎన్జీవో మిగతా 2లో

మద్యం షాపులకు 14న డ్రా

ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీలో భాగంగా మద్యం దుకాణాలకు లాటరీ నిర్వ హణను నిబం ధనల మేరకు పటిష్టవంతంగా, పారదర్శకంగా మిగతా 2లో

బాలికల ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించాలి

ఐసిడిఎస్ సిడిపిఓ దీప్తి

విశాలాంధ్ర - ముదినేపల్లి : బాలికల ఆరోగ్య సంరక్షణపై దృష్టించాలని ఐసిడిఎస్ సిడిపిఓ దీప్తి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ముదినేపల్లి మండల పరిషత్ ప్రాంగణంలో నిర్వహించారు. భవిష్యత్తు కోసం బాలికల దృష్టి అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ సమాజంలో బాలికలు అసమానతలకు గురికాకుండా చూడాలన్నారు. ఆడపిల్లల విద్యపై ఆసక్తిని కలిగించి సామాజిక రుగ్మతలకు లోను కాకుండా ఎలాంటి ఒత్తిడులకు వివక్షతకు గురికాకుండా చూడాలన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సిహెచ్ ప్రసన్న, ఝాన్సీ, అంగన్వాడి కార్యకర్తలు, కిషోరబాలికలు పాల్గొన్నారు.

బాలికల భవిష్యత్తు అందరి బాధ్యత

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: బాలికల భవిష్యత్తు మనందరి సమిష్టి బాధ్యతని నూజివీడు ఆర్డీవో ఎం.వాణి అన్నారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ అధికారులు బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎం. వాణి మాట్లాడుతూ బాలికల భవిష్యత్తు కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఏమైనా సమస్యలు వస్తే బాలికలు, మహిళలు, అంగనవాడి కార్యకర్తలు, తన సంప్రదించవచ్చన్నారు. స్నేహారైడ్స్ పిల్లలు చేసిన నృత్యాలను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎస్.వై నూరాని, ఇంచార్జ్ తహసీల్దార్ సుబ్బారావు, సూపర్వైజర్ ధనలక్ష్మి,స్నేహారైడ్స్ నిర్వాహకులు బసవరాజు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలపై అత్యాచారాలు జరగకుండా నివారించాలి : ఎంపీడీవో విజయకుమారి

విశాలాంధ్ర - నిడమర్రు: బాలికల పై అత్యాచారాలు జరగకుండా చూడవలసిన బాధ్యత అందరి పైన ఉందని నిడమర్రు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి జి. విజయ కుమారి అన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని బాలికలపై అత్యాచారాలు జరగకుండా ప్రతి ఒక్కరు చూడాలని ఆమె అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ నిడమర్రు సెక్టర్ సూపర్వైజర్ ఎం. రూప దేవి మాట్లాడుతూ లింగ అసమానత, విద్య పరిమితులు, పాఠశాల డ్రాపౌట్ లు, ఆరోగ్య సంరక్షణ, బాల్య వివాహాలు,బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు అనర్థలు,బాలికలకు ఉన్న హక్కులు పథకాల గురించి వివరించారు. యువతులు, వారి వారి రంగాల్లో సాధించిన అభి వృద్ధిని ప్రతిబింబించేలా ఈ వేడుకలు జరుగుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోకిషోర్ బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

వ్యర్థ జలాల తరలింపు పైప్ లైన్ నిర్మాణంపై ఒప్పందం

విశాలాంధ్ర -నూజివీడు :నూజివీడు ట్రిబుల్ ఐటీలో వ్యర్థ జలాలను బయటకు తరలించేందుకు నిర్మించాల్సిన పైప్‌లైన్ నిర్మాణానికి సంబంధించి నూజివీడు మున్సిపాలిటీ ట్రిబుల్ ఐటీల మధ్య ఎం ఓ యు ఒప్పందం కుదిరింది. ఎంఓయుపై నూజివీడు మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ అమరేంద్ర కుమార్‌లకు మధ్య సంతకాలు జరిగాయి. దీనితో త్వరలో వ్యర్థ జలాల సరఫరాలకు సంబంధించి పైప్లైన్ నిర్మాణాలు జరగనున్నాయి. ఈ సమావేశంలో మున్సిపల్ డిఈ లక్ష్మీనారాయణ, ట్రిబుల్ ఐటి ఏఈ భార్గవ్ పాల్గొన్నారు.

నూజివీడు వైన్ షాపులకు 580 టెండర్లు

విశాలాంధ్ర -నూజివీడు :నూజివీడు నియోజకవర్గ పరిధిలోని 16 వైన్ షాపులకు 580 టెండర్లు వచ్చినట్లు ఎ.మస్తానయ్య తెలిపారు. నూజివీడు మండల,పట్టణ పరిధిలోని ఏడు షాపులకు 230 దరఖాస్తులు, చాట్రాయి పరిధిలోని రెండు షాపులకు 90, ముసునూరు పరిధిలో మూడు షాపులకు 125, ఆగిరిపల్లి పరిధిలోని నాలుగు షాపులకు 145 దరఖాస్తులు దాఖలైనట్లు ఆయన తెలిపారు. టెండర్లను ఈనెల 14వ తేదీ ఏలూరులోని చలసాని గార్డెన్‌లో ఉదయం 8 గంటలకు లాటరీ తీయనున్నట్లు తెలిపారు.

ప్రతిరూపం మహిళ

(1వ పేజీ తరువాయి)

కూటమి నాయకులు ఆవిష్కరించారు. చిన్నారులను, బాలికలను వారి వారి జీవిత లక్ష్యాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ మహిళల్లో అంతర్లీనంగా దాగిఉన్న శక్తిసామర్థ్యాలను తమకుతామే గుర్తించాలన్నారు. దసరా తొమ్మిది రోజులు ఒక్కొక్క రోజు ఒక్కొక్క అమ్మవారి శక్తిస్వరూపాలతో మహిళలను ఆరాధిస్తారని చెప్పారు. విజయానికి ప్రతిరూపంగా కొలిచే దసరా నవరాత్రులు పండగ సమయంలో భేటీ బచావో భేటీ పడావో పేరిట అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ప్రపంచ జ్ఞానమంతా సెల్ ఫోన్ సందే ఉందని అయితే వాటిని మంచికి మాత్రమే వినియోగించాలని సూచించారు. పత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలని, అప్పుడే ప్రపంచం జ్ఞానం తెలుస్తుందని చెప్పారు.బాల్య పరిరక్షణ కమిటీ రాష్ట్ర సభ్యులు టి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బాలికల హక్కులను కాపాడడం కోసం, పరిరక్షణ చర్యల్లో భాగంగా ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి కె.విజయ కుమారి మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పచావో నినాదంతో బాలికల రక్షణ, బాలికలను చదివిద్దాం అనే అంశంపై పలు కార్యక్రమాలు చేపట్టారన్నారు.

జిల్లా పాఠశాల విద్యా అధికారి కె వాసుదేవ రావు మాట్లాడుతూ విద్యాను ప్రతి ఒక్కరూ తప్పకుండా అభ్యసించాలని, ఆడపిల్లలే కదా నిర్లక్ష్యం వహించి స్కూలుకు పంపకపోతే అది నేరంగా పరిగణించే అవకాసం ఉందని హెచ్చరించారు.

అనంతరం ఇటీవలే జరిగిన వివిధ వ్రాత పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుందేటి ప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు, బీజేపీ నాయకులు అడబాల గణపతి, ఆళ్ల శివ నాగరాజు, రాష్ట్ర టీడీపీ బీసీ సాధికార కమిటీ డైరెక్టర్ మనసా అప్పారావు,బాల్య పరిరక్షణ కమిటీ రాష్ట్ర సభ్యులు టీ.రాజేంద్ర ప్రసాద్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

రద్దు చేయాలి

(1వ పేజీ తరువాయి)

పట్టించుకోకపోవడం చాలా దారుణమని అన్నారు.విద్యార్థి భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న ఎస్.వి.ఆర్.కె.శ్రీవైష్ణవి విద్యాసంస్థల గుర్తింపు రద్దుచేసి కళాశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకే బిల్డింగులో 5 రకాల విద్యాసంస్థలు, హాస్టల్ నిర్వహిస్తున్న అధికారులకు కనబడడం లేదా అని అధికారులను ప్రశ్నించారు.

కరస్పాండెంట్ పై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి అతన్ని శిక్షించేంతవరకు విద్యార్థి, యువజన సంఘాలుగా ఈ పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సాదిక్ బాబు రంజిత్,దుర్గాప్రసాద్, పిడిఎస్ యు ఏలూరు నగర అధ్యక్షులు ఎం.క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

రాణించాలి

(1వ పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లలకు కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో రాణించాలన్నారు.సమాజంలో బాలికల విలువలు చాలా ఉన్నతమైనవి అన్నారు. అందుకు అనుగుణంగా క్రమశిక్షణ పట్టుదల మానసిక వికాసం ఆత్మవిశ్వాసం కలిగినప్పుడు మరింత విలువైనదిగా ఉంటుందన్నారు. సమాజంలో మహిళలు స్వావలంబన దిశగా అడుగులు ముందుకు వేయడం శుభపరిణామమన్నారు. ప్రతి బాలిక ఉన్నతంగా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తేగలరన్నారు ఈ సందర్భంగా బాల్య వివాహాలను ఎదిరించి మంచిగా చదువుకుంటున్న పలువురు బాలికలను అభినందిస్తూ వారికి సర్టిఫికెట్లను కలెక్టర్ అందజేశారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ కె.పద్మావతి,డిసిపిఓ సూర్యచక్ర వేణి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలు తగదు

(1వ పేజీ తరువాయి)

అన్నారు. అది దేశ రాజకీయాల లౌకిక స్వభావాన్ని తునాతునకలు చేస్తుందని పేర్కొన్నారు. 2002లో ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా గుజరాత్ సామూహిక హత్యాకాండ సంఘ్ పరివార్ ఆచరిస్తున్న మతోన్మాద ఎజెండా వికృత రూపాన్ని మనకు బట్టబయలు చేసిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో, లౌకికవాదం ను పరిరక్షించడంలో సీపీఐ శ్రేణులు కృషి చేయాల్సిన అవసరముందన్నారు బీజేపీ నుండి దేశాన్ని కాపాడేందుకు మనం నడుంబిగించాలని అన్నారు. ఈ సమావేశంలో జట్లసంఘం అధ్యక్షులు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు, నగర కార్యదర్శి వి. కొండలరావు, జట్ల సంఘం కార్యదర్శి సప్పా రమణ, దేముడు బాబు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు ఎంపీ పుట్టా మహేష్ విజయదశమి శుభాకాంక్షలు

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే విజయదశమి వేడుకలను ఆనందోత్సాహా లతో ప్రజలంతా జరుపుకోవాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు,కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

14న డ్రా

(1వ పేజీ తరువాయి)

నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారుల ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి మద్యం షాపుల డ్రా ప్రక్రియపై ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 14న పెద్ద అమిరం నిర్మలాదేవి కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన మద్యం షాపుల డ్రా ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటుతోపాటు,ట్రాఫిక్ నియంత్రణకు, పార్కింగ్ కు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తుగా జనరేటర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

డ్రా జరిగే ప్రాంతంలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలను, త్రాగునీటి ఏర్పాట్లకు ఆదేశించారు. డబ్బులు లెక్కించడానికి అవసరమైన లెక్కింపు మిషన్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈనెల 12,13 తేదీలలో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి,14వ తేదీ మద్యం షాపుల కోసం లాటరీ తీయడం జరుగుతుందని తెలిపారు.

అదే రోజు కేటాయింపు ప్రకియను పూర్తి చేస్తామని, ఈనెల 16 వ తేదీ నుండి నూతన మద్యం విధానాన్ని అనుసరించి ప్రవేటు మద్యం షాపులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని 175 మద్యం షాపులకు శుక్రవారం సాయంత్రం నాటికి సుమారు 4,400 దరఖాస్తులు అందినట్లు తెలిపారు.మద్యం షాపుల దరఖాస్తుకు అన్ లైన్ తో సహా అన్ని విధానాలలో 11వ తేదీ రాత్రి గం.7లోపు దరఖాస్తులు స్వీకరణ గడువు ముగుస్తుందన్నారు.ప్రతి దరఖాస్తుదారునికి లాటరీ నిర్వహించే ప్రదేశం, సమయం వివరాలు వారి మొబైల్ కు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.మద్యం షాపుల డ్రా ప్రక్రియను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి డా.ఆర్.ఎస్.కుమారేశ్వరన్, డిపో మేనేజర్ రంగారెడ్డి, సహాయ ఎక్సైజ్ అధికారి ప్రసాద్ రెడ్డి,డిఎస్పి ఆర్.జి.జయ సూర్య,జిల్లా గణాంక శాఖ అధికారి ఏ.గణేష్,జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

విశాలాంధ్ర -భీమవరం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగం పంచుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు అన్నారు. పర్యావరణ పరిరక్షణలో

భాగంగా శుక్రవారం ఐఎఎల్ అధ్వర్యంలో భీమవరం జాతీయ రహదారి వెంబడి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ మొక్కలు జీవకోటికి ప్రాణాధారమని మొక్కలు నాటి ప్రతి రోజూ వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఐఎఎల్ సభ్యులు పాలా రాఘవేంద్రరావు, మామిడిశెట్టి రామకృష్ణ, సిపిఐ నాయకులు పాలా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా మృతి పారిశ్రామిక, వ్యాపార రంగానికి తీరని లోటు

విశాలాంధ్ర- కామవరపుకోట: ప్రముఖ వ్యాపార దిగ్గజం టాటా గ్రూప్స్ చైర్మన్ రతన్ టాటా మృతి దేశానికి, పారిశ్రామిక, వ్యాపార రంగానికి తీరని లోటని సీపీఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు.రతన్ టాటా జాతీయస్థాయిలో విలువలతో కూడిన వ్యాపార రంగంలో ఒక పెద్ద బ్రాండ్‌ను సృష్టించారని కొనియాడారు. వ్యాపార రంగంలో వచ్చిన ఆదాయంలో 60 నుండి 70శాతం వరకు ప్రజా అవసరాలకు ఉదారంగా దానం చేసేవారని కొనియాడారు. ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న రతన్ టాటా మృతికి సిపిఐ మండల సహాయ కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, మండల కార్యవర్గ సభ్యులు ఉద్దేటి సత్యనారాయణ,చలమల శ్రీనివాసరావు, ఏమంద్ర స్వామి దాసు,బొడ్డు సిద్దు,పి.రాము లమ్మ, ఎఐటియుసి నాయకులు మేనుగుల దుర్గారావు, కోతాటి వెంకటేశ్వరరావు,బివి రాఘవులు, బాలిన రమణారావు, తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

ప్రపంచ 'తెలుగు సాహితీ కళా జాతర'కు అక్షర కిరీటి తెన్నేటి మాస్టారు కు ఆహ్వానం

విశాలాంధ్ర- పాలకోడేరు: అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ ఐ.ఎస్.ఓ. గుర్తింపు పొందిన, అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ " శ్రీ శ్రీ కళావేదిక " ఆధ్వర్యంలో ఈ నెల19, 20 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బుద్ధాల కన్వెన్షన్ హాలులో ఇరవై నాలుగు గంటలూ జరుగనున్న ప్రపంచ తెలుగు సాహితీ కళాజాతరలో కవిగా తమ కవిత్వాన్ని వినిపించే అవకాశం, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన

సాహితీ వేత్త తెలుగు మాస్టారు అక్షర కిరీటి తెన్నేటి మాస్టారుకు దక్కింది. ఈ మేరకు శ్రీశ్రీ కళావేదిక నుండి ఆయనకు ఆహ్వాన పత్రం అందింది. ఈ వేదికపై ఈ రెండు రోజుల్లో మూడు వందలకు పైగా కవులు, గాయకులు, కళాకారులు పాల్గొన నుండగా, అందులో కవిత్వ వేదికపై కవులలో ఒకడిగా తాను పాల్గొనడానికి ఆహ్వానం పొందడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెన్నేటి మాస్టారు చెప్పారు.

అత్యంత వైభవంగా అఖండ జ్యోతుల దినోత్సవం

విశాలాంధ్ర- పాలకోడేరు: నిప్పుల గుండం ప్రవేశం దసరా మహోత్సవ వేడుకల్లో భాగంగా.. పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామంలో గురువారం బ్రహ్మశ్రీ చేబ్రోలు రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో నియమ నిష్టలు భక్తిశ్రద్ధలతో లోక కళ్యాణార్థం అఖండ జ్యోతులతో గ్రామోత్సవం నిర్వహించారు ..అనంతరం శ్రీ వేణుగోపాల స్వామి శ్రీ సోమేశ్వర స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో సుమారు 100 మంది భవాని దీక్షపరులు భక్తులు నిప్పుల కుండం ప్రవేశం చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

స్వీపర్ల బకాయిలు చెల్లించాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు

విశాలాంధ్ర-లింగపాలెం: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లకు 20 నెలల వేతనాలు పెండింగులో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే వీటిని చెల్లించాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కార్యదర్శి బుచ్చిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2018, 2019కిసంబంధించి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రూ.4 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు. వీరిలో లింగపాలెం మండలానికి సంబంధించి 54 ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు ఉన్నారని అన్నారు. 2018-2019 సంవత్సర కాలంలో బకాయిలు ఉన్నాయని అప్పట్లో ఎన్నికల కోడ్ రావడం వల్ల బకాయిలు చెల్లించేందుకు వైసీపీ ప్రభుత్వం వీరికి సంబంధించి బడ్జెట్ కేటాయించలేదని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బకాయిలు పడ్డ వేతనాలను తిరిగి ఈయన ముఖ్యమంత్రి అయ్యాక చెల్లిస్తారని ఆశతో ఉన్నారని ఇప్పటివరకు వీటిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం

దురదృష్టకరమని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు రూ. 40వేలు, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వారికి రూ. 80వేలు చొప్పున బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలో బకాయిలు కోట్లలో ఉన్నాయని ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యతో పాటు స్వచ్ఛభారత్ కార్మికులకు కనీస వేతనం నిర్ణయించి వాటిని చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించాలని,లేదంటే ఆందోళన చేపడతామని బుచ్చిబాబు హెచ్చరించారు.

ఆడపిల్లల రక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర -టి.నరసాపురం: సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న నేరాల నుండి వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎం లక్ష్మి తెలిపారు. జాతీయ బాలికా దినోత్చవం సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ జి సునంద అధ్యక్షతన శుక్రవారం అవగాహన నిర్వహించారు.

ఈ సందర్భంగా సూపర్వైజర్ లు ఎం లక్ష్మి, జి ఉషారాణి లు మాట్లాడుతూ 18 సంవత్సరముల లోపు పిల్లలపై జరుగుతున్న హింస నుండి వారిని రక్షించాలన్నారు. బాల్య వివాహాలతో అనేక అనర్థాలు జరుగుతున్నాయని బాల్య వివాహాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ప్రతి కుటుంబంలో బాలురతో సమానంగా బాలికలను కూడా చదివించాలని వారు ఎంతవరకు చదివితే అప్పటివరకు చదివించాలని ఆమె తెలిపారు. బాలికలకు గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటి స్థలం భూమిని పరిరక్షించాలని వృద్ధురాలి వినతి

విశాలాంధ్ర-టి.నరసాపురం: తన పెద్ద కుమారుడు, విఆర్ఓ కలసి 27సెంట్ల ఇంటి స్థలం భూమిని అక్రమ విక్రయాలు చేపట్టారని తన భూమిని పరిరక్షించి రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరుతూ మండలంలోని బంధంచర్ల గ్రామానికి చెందిన వృద్ధురాలు ఓబిళ్ళనేని చుక్కమ్మ రెవెన్యూ , పోలీసులకు ఫిర్యాదు చేశారు. బందంచర్ల గ్రామంలో తనకు జరిగిన అన్యాయాన్ని శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా చుక్కమ్మ మాట్లాడుతూ తనకు ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారని అందరికీ వివాహాలు జరిగి ఎవరికి వారు జీవిస్తున్నారని తెలిపారు. తాను ప్రభుత్వం అందిస్తున్న వృద్ధాప్య పింఛనుతో జీవనం సాగిస్తున్నట్లు ఆమె తెలిపారు. బంధంచర్ల గ్రామంలో సర్వే నెంబరు 21/5లో 0.27 సెంట్లు ఇంటి స్థలం ఉందన్నారు. ఆ భూమిని కొడుకులు, కుమార్తెలకు ఎవరికి పంచలేదన్నారు. ఆ భూమిని అందరికీ సమానంగా పంచాలని అనుకుంటున్న సమయంలో పెద్ద కుమారుడు ఓబిళ్ళనేని వీరభద్రరావు కుటుంబ సభ్యులకు

తెలియకుండా స్థానిక విఆర్ఓ సాయంతో 14.5 సెంట్లు తన మనవడు రేవంత్ సాయి పేరున అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో పాటు స్థానికంగా వాసిరెడ్డి గణేష్ అనే వ్యక్తికి 1. 5 సెంట్లు అక్రమంగా విక్రయించాడని తెలిపారు. భూమి పై పూర్తి హక్కు దారురాలైన తనకు తెలియకుండానే విఆర్ఓ ద్వారా ఫ్యామిలీ సర్టిఫికెట్ చేయించి అక్రమ రిజిస్ట్రేషన్ , విక్రయాలు చేసి తనను మోసగించారని అసలు నా అనుమతులు లేకుండా రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈ విషయంపై నా పెద్ద కుమారుడు ఓబిళ్ళనేని వీరభద్రరావు ను ప్రశ్నించగా చంపుతామని బెదిరించినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ విషయం పై విచారణ చేసి తన స్థలాన్ని పరిరక్షించాలని కోరారు.

పత్తేపురం విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర - నిడమర్రు: అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఏలూరులో నిర్వహించిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలో నిడదవోలు మండలంచిననింద్రకొలను(పత్తేపురం) జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని సిరిసెట్టి అమృత లక్ష్మీసాయి ద్వితీయ స్థానం సాధించింది.శుక్రవారం ఏలూరులో జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి.సత్యనారాయణ,ఉపాధ్యాయులు సుబ్బరాజు, మూర్తి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల దుకాణం ప్రారంభం

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు పట్టణం అడబాల థియేటర్ వద్ద ప్రభుత్వ నిత్యావసర సరుకులు దుకాణాన్ని శుక్రవారం ఆర్డీవో దాసి రాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బయట మార్కెట్లో రేట్లు అధికంగా ఉండడంవల్ల తక్కువ రేట్లకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఈ దుకాణాల ద్వారా సరుకులు అందజేస్తుందన్నారు.ఆధార్ కార్డు అందజేసి తక్కువ ధరలకు నిత్యావసరాలు పొందవచ్చన్నారు. కిలో టమోటా రూ.40, పామాయిల్ ప్యాకెట్ రూ.110, సన్ ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ రూ.124, ఉల్లిపాయలు కేజీ రూ.47లకు అందిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పట్టణ సిఐ రజిని కుమార్, తహశీల్దార్, వై.దుర్గా కిషోర్, సివిల్ సప్లైస్ డిటి నరేష్ కుమార్, కోడి విజయభాస్కర్, గండేటి వెంకటేశ్వరరావు (జి.వి), కర్నేన గౌరు నాయుడు, జక్కంపూడి కుమార్, ఉన్నమట్ల కపర్ది, చౌక డిపో అధ్యక్షులు బాబ్జి కార్యదర్శి శ్రీను, టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు జిల్లా ఎస్.పి. కె. ప్రతాప్ శివ కిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో విజయ దశమి పండుగ శు

భాకాంక్షలు తెలిపారు. విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్.పి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ప్రతి ఒక్కరూ ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

మహిషాసుర మర్దని దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

విశాలాంధ్ర - పాలకొల్లు: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రులు కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారిని మహిషాసుర మర్దని దేవి అవతారంలో అలంకరించారు. మహిషాసురుడిని సంహరిస్తూ ఉన్నట్లుగా చేసిన అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు సిబ్బంది భక్తులకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జిల్లా ప్రజలకు కలెక్టర్ దసరా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఏలూరు: దసరా పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపి విజయాలు చేకూర్చాలని ఆకాంక్షించారు.

జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

విశాలాంధ్ర -భీమవరం: విజయ దశమి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శుక్రవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. విజయ దశమి పండుగ భక్తి శ్రద్దలతో ప్రజలు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగ. నవరాత్రి పండుగ సందర్భంగా, భక్తులు దుర్గాదేవి యొక్క తొమ్మిది రూపాలను పూజిస్తారు. ఇది ధర్మం యొక్క ఆధిపత్యాన్ని మరియు చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుంది. విజయ దశమి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికి శ్రీ దుర్గాదేవి ఆశీశ్సులు అందించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

నూనె ధరలు క్రమబద్దీకరణ

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: సామాన్యులకు నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ తెలిపారు.శుక్రవారం స్థానిక పతేబాదు రైతు బజారులో పామాయిల్ ,సన్ ఫ్లవర్ ఆయిల్ స్పెషల్ కౌంటర్ను ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జోక్యంతో వివిధ నిత్యావసర వస్తువుల ధరలు అదుపులోకి వచ్చాయన్నారు.ఒక పక్క రైతులకు గిట్టుబాటు ధర, మరోపక్క వినియోగదారులకు సరసమైన ధరకు నిత్యావసర వస్తువులు అందించే విధంగా ప్రభుత్వం ఆయా ధరలను క్రమబద్ధీకరణ చేస్తున్నదన్నారు.ఇందులో భాగంగా సన్ ఫ్లవర్ గోల్డ్ డ్రాప్ ఆయిల్ (910 గ్రా)లీటరు రూ. 124, పామ్ ఆయిల్ 850 గ్రాములు ప్రియా గోల్డ్,కుప్పలు,ఫస్ట్ క్లాస్ బ్రాండ్లు రూ.110 రూపాయలకు రైతు బజారు స్పెషల్ కౌంటర్ తో కలిపి ఆరు చోట్ల వినియోగదారులకు విక్రయించేందుకు ఏర్పాటు చేయడమైనదన్నారు.ఒక తెల్ల కార్డు గల కుటుంబానికి లీటరు సన్ ఫ్లవర్ ఆయిల్ మూడు ప్యాకెట్లు,850 గ్రాముల గల పామ్

ఆయిల్ ప్యాకెట్ పొందడానికి అర్హులు అన్నారు.రేషన్ కార్డు వివరాలు సమర్పించి వీటిని ఆయా ధరలకు పొందవచ్చు అన్నారు. టమాటాలు కిలో రూ.50, ఉల్లిపాయలు కర్నూలు రకం కిలో రూ. 38కు అందించేందుకు కూడా ఏర్పాటు చేశామన్నారు. దసరా పండగ సమయంలో ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఎస్ఓ ఆర్ఎస్ రాజు,మర్చంట్ ఛాంబర్ అధ్యక్షులు నేరెళ్ళ రాజేంద్ర,స్థానిక నాయకులు బొద్దాని శ్రీనివాస్, నాయుడు సోము,అర్నేపల్లి తిరుపతి రావు,తదితరులు పాల్గొన్నారు.

బాలికా ఔన్నత్యాన్ని గుర్తించాలి

విశాలాంధ్ర -నూజివీడు: అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. నూజివీడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న నూజివీడు ఆర్డీవో ఎం. వాణి మాట్లా డుతూ బాలికలంతా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

బాల్య వివాహాల నిరోధానికి సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలకు ఉన్న సమస్యలపై చర్చ జరగాలని అప్పుడే బాలికల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సిడిపిఓ నూరాని మాట్లాడుతూ బాలికల ఔన్నత్యాన్ని గుర్తించి వారికి విద్య, వైద్యం, పౌష్టికాహారంవంటివి అందిస్తూ దేశ అభివృద్ధిలో వారి పాత్రను పెంపొందించాలన్నారు. బాలికలు సవాళ్లను ఎదుర్కొని ప్రగతి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రఘురామకృష్ణరాజును అరెస్టు చేయాలి

మాజీ ఎంపీ హర్షకుమార్

విశాలాంధ్ర -భీమవరం: ఎస్సీ, దళిత క్రైస్తవులను ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు దూషించి అవమానించారని ఆరోపిస్తూ ఆయనను అరెస్టు చేయాలని మాజీ ఎంపీ హర్షకుమార్ డిమాండ్ చేశారు. భీమవరం దళిత ఐకాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏలూరుపాడు సంఘటన విషయంలో పోలీసులు ప్రభుత్వ ప్రేరణతో

తమని చాలా ఇబ్బంది పెడుతున్నారన్నారు. సమావేశంలో దళిత ఐకాస నాయకులు గంటా సుందర్ కుమార్, తాళ్లూరి మధు తదితరులు పాల్గొన్నారు.

జట్లపాలెంలో సీతా-రామ,లక్ష్మణ-ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - పెంటపాడు: జట్లపాలెం గ్రామం నందు గల యాదవపేట లో సీతా,రామ,లక్ష్మణ, ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు రెండవరోజు శుక్రవారం శాస్త్రోక్తముగా ఘనంగా నిర్వహించారు. తిరుపతి నుండి వచ్చిన వేద పండితులు పూజ కార్యక్రమాలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.శుక్రవారం ఉదయం

విశ్వక్ సేనపూజ యాగశాల ప్రవేశం ద్వారా తోరణం, ధ్వజాకుంభారాధనం, పుణ్యాహవచనం,ధాన్యాదివాసం, క్షీరదివాసం,జాలాదివాసం అనే 17 కళశాలతో పూజలు తదితర పూజాధికాలు,వేద మంత్రాల నడుమ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం యజ్ఞ క్రతువుని జరిపించారు.విష్ణు సహస్ర నామాలు ఆలాపన చేసారు. జట్లపాలెం గ్రామానికి చెందిన గ్రామస్థులు,వివిధ ప్రాంతాల్లో ఉంటున్న గ్రామ ఆడపడుచులు, జట్లపాలెం పరిసర గ్రామాలకు చెందిన భక్తులు సీతారాములను దర్శించుకుని పూజాధికాలు నిర్వహించారు.నూతనంగా నిర్మించిన ఆలయం విద్యుత్ దీప కాంతులతో శోభాయమానం గా వెలుగులు చిమ్ముతోంది. ఆలయ పరిసరాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. దసరా శుభదినాలు కావటంతో ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో చేరుకొని దర్శించుకొన్నారు.అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి పూజలు

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెంలోని ధర్మలింగేశ్వర స్వామి శివాలయంలో ఏర్పాటుచేసిన దుర్గమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. విజయ దశమిని పురస్కరించు కొని ఈ ఆలయంలో నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు.ప్రతిరోజు చండీయాగం,కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.రాత్రి సమయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఏలూరుకు చెందిన శ్రీపాద వల్లభ కూచిపూడి నిత్య ప్రదర్శన ఏర్పాటు చేసారు.కూచిపూడి నృత్యం చేసిన కళాకారులు భక్తులను అలరించారు.దసరా ఉత్సవాల్లో భాగంగా దూర ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.

CHANGE OF NAME

I, **Alluri Rama Krishnam Raju, S/o Alluri Ramalinga Raju**, Resident Address 1-64, Vempa, Bhimavaram Mandal, West Godavari Dist, A.P-534207. I have changed my name from **Alluri Rama Krishna Raju (Old Name)** To **Alluri Rama Krishnam Raju (New name)** hence after all my Documents and Correspondence will be continue with my New Name **Alluri Rama Krishnam Raju.**

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది.
ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	అచ్చన్న వంజారపు, నాగమణి వంజారపు LP0000000028978	20-జూన్-24 13-జూన్-24 నాటికి రూ. 1406185	ఆర్.ఎస్.నం.484/2, దగ్గరి డోర్ నం.8-2, భీమడోలు సబ్ జిల్లా, దెందులూరు గ్రామం, దెందులూరు మండలం, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్-534432 కొలత: 189 చదరపు గజాలు	లాంఛనప్రాయ స్వాధీనత స్వాధీనత తేదీ: 09-10-2024
2	పోచారాపు జి, లక్ష్మీ ప్రమీల గూడపాటి LP0000000010065	19-జులై-24 13-జులై-24 నాటికి రూ. 1519302	ఆర్.ఎస్.నం.186/1, బ్లాక్ నం.5, డోర్‌నం.5-66, గ్రామ కంఠం, దొండపూడి పంచాయతీ, దొండపూడి సబ్ డివిజన్, పోలవరం సబ్ రిజిస్ట్రార్, పశ్చిమగోదావరి, 534318	భౌతిక స్వాధీనత స్వాధీనత తేదీ: 07-10-2024

తేదీ: 12.10.2024
ప్రదేశము: పశ్చిమగోదావరి
అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

విశాలాంధ్ర - అనపర్తి : నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో దాదాపు రూ.14 కోట్ల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రామవరం, మహేంద్రవాడలో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె పండగలో భాగంగా నియోజకవర్గ కూటమినేతల కోరిక మేరకు దసరా పండుగ పురస్కరించుకుని రెండు రోజులు ముందుగానే అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), కూటమినేతలు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి, చిన్నారెడ్డి, ఎన్ ఆర్ కే ప్రసాద్ రెడ్డి,ఒగిరెడ్డి రాధ తదితరులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారానికి 1098 : కలెక్టర్

విశాలాంధ్ర - రాజానగరం : ఆపదలో ఉన్న సమయంలో సైబర్ నెంబర్ 1098 లో పనిచేస్తుందని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. మండల కేంద్రంలో రాజానగరంలో భేటీ బచావో భేటీ పడావోకి కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ స్థానిక విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ ఏ విషయమైనా తొలుత తల్లిదండ్రులు చెప్పాలని, అప్పుడు సమస్య పరిష్కారం కాకపోతే 1098కి ఫోన్ చేయ్యాలని సూచించారు. బాలికలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. దీనిలో భాగంగా రాజానగరంలో భేటీ బచావో భేటీ పడావో పేరిట కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కుందేటి ప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు, బీజేపీ నాయకులు అడబాల గణపతి, ఆళ్ల శివ నాగరాజు, రాష్ట్ర టీడీపీ బీసీ సాధికార కమిటి డైరెక్టర్ మనసా అప్పారావు,బాల్య పరిరక్షణ కమిటీ రాష్ట్ర సభ్యులు టీ.రాజేంద్ర ప్రసాద్,బాల్య పరిరక్షణ కమిటీ జిల్లా సభ్యులు సి.రాజ్ కుమార్,ఐసిడిఎస్ పిడి కే.విజయ కుమారి, డిఈవో కే.వాసుదేవ రావు,తహసీల్దార్ ఎన్.లక్ష్మి లావణ్య, సిడిపివో టి.నాగమణి, ఎంఈవో గుబ్బల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - ఆలమూరు : జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అమలాపురంలో జరిగిన జిల్లాస్థాయి చెస్ పోటీలలో మండల కేంద్రమైన ఆలమూరుకు చెందిన అండర్ 15 విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. బాలికల విభాగంలో గెద్దాడ దేవి అక్షయ ప్రథమ స్థానం కనబరచుగా, ఆశ్రయ తృతీయ స్థానం, పితాని సాయి లిఖిత నాలుగో స్థానాన్ని, అలాగే బాలుర విభాగంలో పితాని జ్ఞాన సత్య కార్తీక్ తృతీయ స్థానం సాధించి ఈనెల 15న గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆలమూరు చెస్ అసోసి యేషన్ గౌరవ అధ్యక్షులు ఒంటిపల్లి పాపారావు, తదితరులు విద్యార్థులను అభినందించారు.

రూ.17 కోట్లతో 'పల్లె పండుగ' : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సీతానగరం: రాజానగరం నియోజకవర్గంలో రూ.17 కోట్లతో పల్లె పండుగ కార్యక్రమం చేపడుతున్నట్లు రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే బత్తుల నియోజకవర్గంలో ఉన్న కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాల ఎంపీడీవోలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్టోబర్ 14 నుండి 21 వరకు జరగబోయే పల్లె పండుగ వారోత్సవాలలో చేపట్టబోయే పనులపై అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. గత వైస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో డ్రైనేజీలు, సీసీ రోడ్లు, స్మశానాలకు వెళ్లే దారి ఇలా పలు రకాల పనులను గాలికి వదిలేసిందని అని అన్నారు. ఈ పనులను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం 'పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామంలో అత్యవసర పనులను ప్రారంభించే విధం ఉప ముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రూ.17 కోట్లతో ప్రతీ గ్రామంలో పనులను ప్రారంభిస్తున్నామని అన్నారు. కావున పల్లె పండుగ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బీజేపీ పార్టీ నాయకులు గ్రామాల్లో జరుగుతున్నా పనులను దగ్గర ఉండి పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్తను కోల్పోయ్యాం : సువర్ణరాజు

విశాలాంధ్ర - దేవరపల్లి : భారతదేశ గొప్ప పారిశ్రామిక వాణిజ్య వేత్తను కోల్పోయింది రతన్ టాటా మృతి పట్ల గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు జనసేన నేతలు సంతాపం రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సువర్ణ రాజు జనసేన నేతలు గోపాలపురం అక్టోబర్ 11 వైభవ్ న్యూ గోదావరి న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి రతన్ టాటా మృతి పట్ల భారతదేశ గొప్ప పారిశ్రామిక వాణిజ్య వేత్తను కోల్పోయిందని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి డి సువర్ణ రాజు పేర్కొన్నారు దేవరపల్లిలో శుక్రవారం గోపాలపురం నియోజవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డి సువర్ణ రాజు మాట్లాడుతూ నియమ నిబత్త కలిగిన గొప్ప జాయితీయతావాది పారిశ్రామికవేత్తను భారత ప్రజలు కోల్పోయారని అన్నారు. రతన్ టాటా తాత జే ఆర్ డి తాత ప్రారంభించిన టాటా స్టీలు పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చేసి వ్యాపార రంగంలో గొప్ప నిపుణులుగా రతన్ టాటా పేరు పొందారు అని అన్నారు. ఆదాయంలో 65% సామాజిక రంగానికే ఖర్చు చేశారని తెలిపారు కరోనా సమయంలో భారతదేశ ప్రజలను ఆపద్భాంధవుడుగా ఆదుకొని రూ.1500 కోట్లు ఖర్చు చేశారని సువర్ణ రాజు పేర్కొన్నారు. గుండుసూది నుండి గూడ్స్ రైలు వరకు టాటా సంస్థ నుండి తయారయ్యాయని అన్నారు. నీరు ఉప్పు తో పాటు అనేక నిత్యావసర వస్తువులు టాటా సంస్థ నుండి తయారు అయ్యాయని దీనికి ప్రధాన కారణం రతన్ టాటాఏనని అన్నారు. స్వాతంత్రం పూర్వం స్థాపించిన టాటా స్టీల్ ను తాత ఆర్ జె డి తాత నుండి ప్రస్తుతం రతన్ టాటా చైర్మన్గా టాటా సంస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశంలో ప్రధాన పారిశ్రామిక సంస్థగా టాటా సంస్థను తీర్చిదిద్దారని అన్నారు. రతన్ టాటా దేశానికి వాణిజ్య పారిశ్రామిక రంగానికి చేసిన సేవలను భారత ప్రభుత్వం గుర్తించి రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని సువర్ణ రాజు కోరారు. ఈ సందర్భంగా రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి సువర్ణ రాజు జనసేన నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు మాధవరపు వెంకటేశ్వరరావు చప్పటి శివనాగ ప్రసాద్ పసుపులేటి ప్రసాద్ దాసరి శేషు పోలుమాటి నాని గంటా సురేష్ మన్నెన సతీష్ మడాల సుందర్ సింగ్ పుప్పాల ప్రసాద్ సిద్ద వెంకటేష్ నిఖిల్ ప్రవీణ్ మణికంఠ జగదీష్ దినేష్ సూరిశెట్టి బాలు జాజిమొగ్గల శ్రీనివాస్ జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

చరిత్ర అనవాలను కాపాడుకునేలా చర్యలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సీతానగరం: ఘన చరిత్ర అనవాలను కపాడుకునేలా చర్యలు చేపడతాం అని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఎమ్మెల్యే అయ్యాక తొలిసారి సీతానగరం గ్రామంలో గల 100 సవంత్సరాల ఘన చరిత్ర కలిగిన కస్తూర్బా గాంధీ ఆశ్రమాన్ని సందర్శించి ఆశ్రమ నిర్వాహకురాలు సుశీలతో ఆశ్రమ స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ1924 లో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా స్వతంత్ర సమరయోధులు శిక్షణ తరగతులు ఇవ్వటానికి డాక్టర్ బ్రహ్మ జోషుల సుబ్రహ్మణ్యం గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌతమీ సత్యాగ్రహ ఆశ్రమానికి 1929, 1933 లో రెండు సార్లు మహాత్మా గాంధీ, కస్తూర్బాతో కలిసి ఆశ్రమానికి విచ్చేసి బస చేయడంతో ఈ ఆశ్రమానికి కస్తూరి గాంధీ ఆశ్రమంగా పేరు మార్చడం జరిగింది అన్నారు. అంతటి చరిత్ర గల ఈ ఆశ్రమానికి యాజమాన్య ప్రత్యేక ఆహ్వానం మేరకు నేడు ఆశ్రమాన్ని సందర్శించి ఇక్కడి పరిస్థితులను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ ఆశ్రమం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా కస్తూర్బా గాంధీ ఆశ్రమానికి పూర్వవైభవం తీసుకురావాలని ఆశ్రమ నిర్వాహకులు విన్నవించుకోగా ఈ విషయమై ఖచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పునర్వైభవం తీసుకువస్తానన్నారు. 100 సంవత్సరాల వేడుక అత్యంత ఘనంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ బాబు, బొంగు రాజారావు, ఎన్డీయే కూటమి నాయకులకు, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాన భవనం నిర్మాణం

విశాలాంధ్ర - రంగంపేట : రెండున్నర కోట్ల రూపాయల వ్యయంతో శ్రీ మాణిక్యాంబ భీమేశ్వర స్వామి అన్నదాన భవనాన్ని నిర్మించిన తోటపేట గణేష్ మిల్, సప్తగిరి హేచరీస్ అధినేత సత్తి సుబ్బారెడ్డిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు అభినందించారు. శుక్రవారం ద్రాక్షరామం భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు అన్నదాన భవనాన్ని సందర్శించి ప్రముఖ పారిశ్రామికవేత్త సత్తి సుబ్బారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

మహిషాసుర మర్దనిగా ...

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలో శుక్రవారం దేవీ నవరాత్రులు మహోత్సవంలో భాగంగా అమ్మవారు మహిషాసుర మర్దని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు దేవరపల్లి బాలదుర్గమ్మ ఆలయంలో ఉదయ అభిషేకాలు ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు. 108 మంది మహిళలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవరపల్లి లో గల సౌభాగ్యదుర్గాంబిక పల్లవు వీధి రామాలయంలో ప్రతిష్టించిన అమ్మవారు విజయ దుర్గమ్మ .మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనం ఇచ్చారు. దేవరపల్లి మండలం పల్లంట్లలో శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరీ సమేత దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు మహిషాసుర మర్దని అవతారం లో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాలలో ఆయా ఆలయ కమిటీ సభ్యులు పైడికొండల సత్యనారాయణ కామిశెట్టి దుర్గారావు పైడికొండల శివయ్య పైడికొండల వెంకటేశ్వరరావు గారపాటి అప్పారావు కామిశెట్టి మంగ మాతు సీత పిన్నమనే వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు పల్లంట్లలో బలుసు సత్యనారాయణ ఈడుపుగంటి శ్రీరామ ప్రసాద్ మొక్కపాటి శ్రీనివాసరావు కొయ్యలమూడి సురేంద్రనాథ్ బెనర్జీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

అపరిశుభ్రమైన మరుగుదొడ్లులేని జిల్లా : కలెక్టర్

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం రూరల్ : సర్వే ఆధారంగా తూర్పు గోదావరి జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు లేని జిల్లాగా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 300 గ్రామ పంచాయతీలలో , రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, కొవ్వూరు, నిడదవోలు పురపాలక సంస్థల పరిధిలో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. సర్వేలో తూర్పు గోదావరి జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ ఎవ్వరూ లేరని, అపరిశు భ్రమైన మరుగు దొడ్లు లేవని జిల్లా పంచాయతీ కార్యాలయము , జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయముల నుంచి నివేదికలు అందాయని తెలియ చేశారు. సదరు నివేదికలు ఆధారంగా తూర్పు గోదావరి జిల్లాని మాన్యువల్ స్కావెంజింగ్ ఫ్రీ , అపరిశుభ్రమైన మరుగుదొడ్లు లేని జిల్లాగా ప్రకటించడం జరిగినదన్నారు. అక్టోబర్ 24 వరకు అభ్యంతరాలు స్వీకరణ చేస్తామన్నారు.

ఆటో- కారు ఢీ.. ఇద్దరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మురారి గ్రామం వద్ద జాతీయ రహదారిపై జగ్గంపేట వైపు నుంచి రాజమండ్రి వైపునకు వెళు తున్న ఆటోను అదే మార్గాన వెళుతున్న కియా కారు ఢీకొనడంతో ఆటో నుజ్జునుజ్జయింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు గండేపల్లి పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఆటోలో ప్రయాణిస్తున్న వారు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంకు చెందిన వారిగా పోలీసులు తెలిపారు. వీరు అన్నవరం దైవ దర్శనానికి వెళ్లి వ్రతం చేయించుకుని తిరిగి వస్తుండగా మురారి వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో ఎం వీరబాబు, సత్యవతిలకు తీవ్ర గాయాలయ్యాయని, వారి పరిస్థితి విషమంగా ఉందని వెంటనే వారిని హుటాహుటిన జిఎస్ఎల్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కృష్ణంరాజుకు సన్మానం

విశాలాంధ్ర - కాట్రేనికోన : అంకితభావంతో ప్రజలకు అందించే సేవలు చిరస్థాయిగా నిలుస్తా యని గెద్దనపల్లి సర్పంచ్ దంతులూరి సీతారామ కృష్ణంరాజును పలువురు అభినందించారు. ఉత్తమ సర్పంచ్‌గా ఎంపికై ప్రభుత్వ ప్రశంసా పత్రం అందుకున్న సర్పంచ్ సీతారామకృష్ణంరాజును పంచా యతీ కార్యాలయంలో గ్రామ ప్రజలు, అధికా రులు ఘనంగా సత్కరించారు. సర్పంచ్ సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాట్రేనికోన ఎస్సై అవినాష్, నాయ కులు దాట్ల పవన్, విత్తనాల వెంకటరమణ, కముజు లక్ష్మీ రమణారావు, ఆకాశం శ్రీనివాస్, ముదునూరు రంగరాజు, చెల్లి సురేష్, దొమ్మేటి పల్లవి వెంకట రావు, వనచర్ల నాగేశ్వరరావు, కార్యదర్శి ఎంటివి వర్మ, వీఆర్వో పెద్దయ్య పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - బిక్కవోలు : పంచారామాల్లో ఒకటైన ద్రాక్ష రామ శ్రీ మాణిక్యంబ దేవి సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన హోమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని శుక్రవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు సత్తి సుబ్బారెడ్డి, నల్లమిల్లి రామగోపాల్ రెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్ (మెళ్ళూరు), సివిల్ కాంట్రాక్టర్ నల్లమిల్లి నాగిరెడ్డి (పొలమూరు) తదితరులు పాల్గొన్నారు.

వంతాడ లేటరైట్ ప్రాంతం ఆర్డీవో సందర్శన

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వంతాడ ఆంధ్రు మినరల్స్ లేటరైట్ ప్రాంతాన్ని పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి పరిశీలించారు. ఇటీవల కాలంలో పెద్దాపురం డివిజనల్ రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టడంతో పెద్దాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ జరుగు తున్న పని విధానాన్ని, మైనింగ్ తవ్వకాలు, తదితర విషయాలను

అక్కడ పనిచేస్తున్న మైనింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మైనింగ్ ప్రాంతానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో ఉన్న వివరాలను ఇవ్వాలని మైనింగ్ నిర్వాహకులకు ఆదేశాల జారీ చేశారు. మైనింగ్ నిర్వాహకులు ఆర్డీవో అడిగిన వాటికి కూడా సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. ఇటీవల కాలంలో మైనింగ్ ప్రాంతంలో ఒక రైతు స్పందనలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు పర్యటించినట్లు తెలుస్తుంది. అయితే ఆర్డీఓ మైనింగ్ ప్రాంతంలో జరుగు తున్న వివరాలను తెలుసుకోవడా నికే పర్యటించారని ప్రత్తిపాడు తాసిల్దార్ సూర్యప్రభ తెలియజేశారు.

ముత్యాలమ్మకు ఎమ్మెల్యే బత్తుల కుంకుమ పూజ

విశాలాంధ్ర - సీతానగరం: ముత్యాలమ్మ అమ్మవారి కుంకుమ పూజలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ. మండలంలో చీపురుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో చెరువు గట్టు పై వెలసిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం దసరా ఉత్సవాలలో భాగంగా ఆలయ ధర్మకర్త గోపిశెట్టి బంగార్రాజు అనంతలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమ పూజలకు ముఖ్య అతిథిగా రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హాజరయ్యారు. దీనిలో భాగంగా ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లప్పుడు అమ్మవారి కృప కటాక్షాలు ప్రజలపై ఉంటూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి సూరయ్య, సుంకర అచ్చారావు, కర్రి నాగేశ్వరరావు, సుంకర తమ్మారావు, గోపిశెట్టి చిన్న అచ్చరావు, మొదలగు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలి : జనసేన

విశాలాంధ్ర - గండేపల్లి : గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి నుంచి ఈరోజు వరకు ఉప్పల పాడు గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులన్నీ దుర్విని యోగం చేశారంటూ ఉప్పలపాడు జనసేన నాయకులు మేడిపోయిన శ్రీను, సత్తి సోమరాజులు అన్నారు. శు క్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉప్పల పాడుకు వచ్చిన జలజీవన్ మిషన్ నిధులు, ఉపాధి హామీ నిధులు, పంచాయతీ నిధులు పంచాయతీ సర్పంచ్, సెక్రటరీలు దుర్వినియోగం చేశారంటూ ఆరోపిస్తున్నారు. పంచాయతీ నిధులు రూ.18 లక్షలు, జలజీవన్ మిషన్ నిధులు రూ.64 లక్షలు గ్రామానికి రావడం జరిగిందని, ఆ నిధులు ఎక్కడా అని గ్రామసభలో అడగ్గా మొహం చాటేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి ఉచిత పైప్ లైన్లు సక్రమంగా వేయించలేదని, డ్రైనేజ్ కాలవల్లో ఈ పైప్ లైన్లు వేయించడం ద్వారా పైపులు లీకై నీరు కలుషితం అవుతుందని, ఆ నీటిని తాగడం వల్ల రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు చెబుతున్నా, పంచాయతీ సెక్రెటరీ పట్టనట్టు వ్యవహరిస్తుందని వారు అన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాన్ని తమ స్వలాభం కోసం వాడుకుంటున్నారని వీటిపై విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల సత్యనారాయణమూర్తి, అంకం ఓం, నూకతట్టు రమణ, దూది శ్రీను, వార్డు మెంబర్లు, ఉప్పలపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు కుంకుమ పూజలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మల్లేపల్లి జాతీయ రహదారి పైవే బ్రిడ్జి ప్రక్కన ఇనకోటి వెంకటేశ్వర రావు స్థలంలో నూతనంగా నిర్మించిన విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద దుర్గమ్మ అమ్మవారికి ప్రీతికరమైన రోజు మహర్నవమి శు క్రవారం ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ పురోహితులు చింతా అరుణ్ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారి యొక్క అనుగ్రహంతో గ్రామంలో ఉన్న 18 మంది పెద్దపెద్ద పేరంటాళ్లను కూర్చోబెట్టి వాళ్ళందరికీ పూజ చేయించి సువాసిని పూజ జరిపించారు. గ్రామ ఉపసర్పంచ్ దొమ్మా శ్రీను, వెలిది సుబ్రహ్మణ్యం, అడబాల గంగారావు, పడాల శ్రీను, ఉండమట్ల వెంకటేశ్వరరావు, శ్రీను, త్రిమూర్తులు, ఇనకోటి భాస్కరరావు, నరవ శ్రీను, వెలిది వెంకట్రాజు, వెలిది చిన్ని, తమటం ప్రసన్న, అంకం శ్రీను, సోమిశెట్టి శ్రీను, దుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల ర్యాలీ

విశాలాంధ్ర - పిఠాపురం : స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. తపాలా వారోత్సవాలు చేస్తూ తపాలా శాఖ అంది స్తున్న సేవలను ప్రజలకు తెలిసే విధంగా ఫ్లెక్సీలతో ప్రదర్శన చేశారు. ఐపిబిపి మేనేజర్ కే రాజకుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తపాలా శాఖ సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా బాలికలకు మంచి భవిష్యత్తు ఇవ్వడానికి ఈ పథకాన్ని వినియోగించు కోవాలని ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శించడం జరిగిందని, ఇంటి వద్దకే బ్యాంకింగ్, అలాగే జీవిత బీమా 550 కడితే పది లక్షల ఇన్సూరెన్స్ వస్తోంది. ఈ సం దర్భంగా ఆయన తెలిపారు. పిఓ సూర్య ప్రకాష్, ఎస్‌పిఎంఎస్ఎల్ రెడ్డి, తపాలా శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - పెదపూడి : పెదపూడి మండలం గండ్రేడు, పెదపూడి శెట్టిబలిజ రామాలయం, సంఘంగా సెంటర్, కొంగర వీధి, వేపచెట్టు కింద ఉన్న శ్రీ దుర్గా దేవి ఆలయంలో అమ్మవారిని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు. శుక్రవారం దేవీ నవరాత్రులు పురస్కరించుకుని ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లో నల్లమిల్లి విజయం సాధిస్తే 108 టెంకాయలు చెల్లించుకుంటా అని మొక్కుకున్న మాజీ సర్పంచ్ మేడిశెట్టి సత్యనారాయణ మొక్కు బడి ఎమ్మెల్యే చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

దేవి కటాక్షం అందరిపై ఉండాలి :తుమ్మలపల్లి

విశాలాంధ్ర - జగ్గంపేట : కనకదుర్గమ్మ తల్లి కటాక్షం ప్రజలందరిపైనా ఉండాలని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ ప్రార్థించారు. జగ్గంపేట మండలం రామవరం శ్రీ సత్యసాయి బాబా ఆలయం వద్ద దుర్గా యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మం డపంలోని దుర్గమ్మతల్లిని ఆయన దర్శించుకున్నారు. శరన్నవరాత్రుల్లో దుర్గాష్టమి చాలా పవిత్రమైందని, అమ్మ వారిని పూజిస్తే అందరినీ రక్షిస్తుందన్నారు. అన్న సంతర్పణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆహారాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటీసీ సభ్యులు దొడ్డ శ్రీను, గ్రామ జనసేన పార్టీ నాయ కులు వేణు, మండపాక బాపన్నదొర, దుర్గా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సోమాలమ్మకు పంచామృత అభిషేకం

విశాలాంధ్ర - జగ్గంపేట : దుర్గాష్టమి సందర్భంగా స్థానిక హైస్కూల్ వద్ద ఉన్న సోమా లమ్మ అమ్మవారికి శు క్రవారం పంచామృత అభి షేకం, హోమం నిర్వహిం చారు. రుచి హోటల్స్ అధినేత నాగేంద్ర చౌదరి దంపతులచే పురోహితులు వేద మంత్రోచ్ఛారణలతో హోమం చేయించారు. దుర్గాష్టమిని పురస్కరించుకుని అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, హోమం చేసామని నాగేంద్ర చౌదరి తెలిపారు. పది రోజులుగా నడిచి వెళ్లే భవానీ భక్తులకు మా మోహన్ కృష్ణా రెసిడెన్సిలో ఆశ్రయం కల్పించి, భోజనాలు పెట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాగేంద్ర చౌదరి కుటుంబ సభ్యులు నవదీప్ వెంకట సాయి, జ్ఞానేశ్వర్, భక్తులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంగర ఆవరణలో నిర్మించిన బలుసు సుబ్బారావు మెమో రియల్ ట్రస్ట్ నూతన భవనములో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరంలో అప్తాలమిక్ ఆఫీసర్ ఎస్ సత్యనారాయణ 48 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అందులో 4 గురికి కాటరాక్ట్ ఆఫరేషన్స్ అవసరమని, 18 మందికి కళ్ళ జోళ్ళు అవసరమని గుర్తించారు. వారికి కాటరాక్ట్ ఆఫరేషన్స్ ఏరియా ఆసుపత్రి నందు త్వరలో చేయిస్తామని, కళ్ళ జోళ్ళు కూడా ఉచితంగా అందజేస్తామని తెలియజేసారు. వైద్యాధికారి డా పిఎస్ఎస్ డి రత్నకుమారి, ఎమ్‌పిహెచ్ఇఒ జె మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి రామారావు, ఎఎన్ఎమ్ సిహెచ్ దుర్గ, ఆశలు మేరీ, విజయ పాల్గొన్నారు.

కార్మికుల నిరసన

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ వీరభద్ర రొయ్యల ఫ్యాక్టరీ యాజమాన్యం స్పందించకపోవడంతో కార్మికులు రెండవ రోజు కూడా నిరసన చేపట్టారు. యాజమాన్యం వేతనాలు పెంచమంటే పెంచకుండా పోలీసులు సహాయంతో కార్మికులను బెదిరించి ఫ్యాక్టరీ లోపల ఉన్న ముడి సరుకును వాహనాల ద్వారా తరలించడం సరికాదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరభద్ర రొయ్యల ఫ్యాక్టరీ వద్దకు కార్మిక సంఘం జిల్లా నాయకులు చెక్కల రాజకుమార్ చేరుకుని ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఇదే పరిశ్రమలో కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోవడంతో కూటమి ప్రభుత్వం నాయకులు ఇది సరికాదని కూటమి ప్రభుత్వం రాగానే తక్షణ చర్యలు తీసుకుంటామని కార్మికులకు అండగా నిలుస్తామని చెప్పినా నాయకులు ఈరోజు ఇదే పరిశ్రమంలో కార్మికులకు కనీస వేతనాలు ,కార్మిక చట్టాలు అమలు చేయకపోతే ఎందుకు ఇంత వరకు కార్మికులకు న్యాయం చేయలేదని గుర్తు చేశారు. కార్మిక సమస్యలపై తక్షణమే స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. కార్మికులకు కార్మిక సంఘాలు నిరంతరం అండగా నిలుస్తుందని ఐక్యతతో పోరాడితే మీ డిమాండ్లు పరిష్కారం అవుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్మికులకు కనీసం ఈఎస్ఐ, పీఎఫ్ కూడా అమలు చేయకపోవడం చాలా అన్యాయమని అన్నారు .పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచమంటే రొయ్యల ఫ్యాక్టరీ యాజమాన్యం వ్యవహరిస్తున్న నిరంకుశ వైఖరిని ఖండిస్తున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ సందర్భంగా కార్మికుల ముందే నేరుగా కార్మిక అధికారులతో పరిశ్రమ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కార్మికుల సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం మండల నాయకులు రొంగల ఈశ్వరరావు, నిట్ల శ్రీను, లోవరాజు, ఫ్యాక్టరీ కార్మికులు ఎస్ రామారావు, జి సందీప్, ఆర్ మణికంఠ, ఎస్ దుర్గాప్రసాద్, హెచ్ దుర్గ, సిహెచ్ వంశీ, బి గంగాధర్, ధర్మరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని భద్రవరం గ్రామంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా దుర్గాదేవి అమ్మవారికి శుక్రవారం బోనాల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరై ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాల సమర్పణ కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, టీడీపీ నాయకులు కొప్పుల బాబ్జి స్థానిక కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న బొమ్మల కొలువు

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా కేంద్రం కాకినాడ సూర్యనారాయణపురం జ్యోతుల వారి వీధిలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకట్టుకుంటోంది. చిక్కం వాసివేవి, చిక్కం రేవతి, వల్లభరెడ్డి లక్ష్మీ దుర్గ, లావణ్య, దివ్య, ప్రద్యుమ్న, శశాంక్‌లు వినూత్న రీతిలో ఈ బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. ఈ బొమ్మల కొలువులో హిందువులకు అత్యంత ప్రాముఖ్యమైన శ్రీకృష్ణుని బృందావనం, కైలాస పర్వతం, తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయ నమూనాలతో పాటు వివిధ దేవత మూర్తుల విశిష్టత గురించి వివరించే విధంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. హిందువుల ఆరాధ్య దైవాలు, సంప్రదాయ బద్ధమైన కళ్యాణం, మేళ తాళాలు, భాజ భాజాభజంత్రీలు తదితర అంశాలు కళ్ళకు కట్టినట్టుగా ఏర్పాటు చేశారు. దేవీ నవరాత్రులు ప్రారంభం నుంచి దసరా ముగిసే వరకు తొమ్మిది రోజులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు చెల్లించి అంగరంగ వైభవంగా ఈ బొమ్మల కొలువు నిర్వహించారు. దేవతామూర్తుల విగ్రహాలు అందరికీ అర్థమయ్యేలా ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు.

దసరా ఉత్సవాలలో చెడి తాలింఖానా

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురంలో 169 ఏళ్లగా విఖ్యాతి గాంచిన చెడి తాలింఖానా గురువు స్వర్గీయ అబ్బిరెడ్డి రామదాసు చెడి తాలింఖానా గురువు అబ్బిరెడ్డి మల్లేష్ ఆధ్వర్యంలో చెడి తాలింఖానా ప్రదర్శన దసరా ఉత్సవాల్లో భాగంగా నేడు అమలాపురం పట్టణంలో జరిగే చెడి తలింఖానా కనువిందు చేయనుంది. అమలాపురం దసరా ఉత్సవాలలో జరిగే గగుర్పాటు కలిగించే అబ్బిరెడ్డి రామదాసు చెడి తాలీంఖానా ప్రదర్శన తిలకించేందుకు. యువతీ యువకులు. రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని చెడి తాలింఖానాలో భాగమైన కర్రసాము, కత్తిసాము, మెనుబాణం, బంతుల కర్రలు, బంతుల తాళ్లు, లేడి కొమ్ములు, మార్వాడి కొమ్ములతో నిపుణులైన కళా కారులు చేసే విన్యాసాలు ఊపిరి బిగబట్టి తిలకిస్తారు గురువు అబ్బిరెడ్డి మల్లేష్ కళ్ళకు గంతలు కట్టుకుని ఒక మనిషి పొత్తికడుపు మీద అరటికాయలు, బీరకాయలు,సొరకాయలు, దోసకాయలు మరియు కొబ్బరికాయలు ఒక్క వేటుతో నరికి ఈ విద్యను చేసి చూపించే విన్యాసం నరాలు తెగే ఉత్కంఠను రేపుతుంది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మా ముత్తాత ఈ చెడీ-తాలింఖానా వీర విద్య ఆది గురువు అమలాపురం పట్టణం మహిపాల వీధికి చెందిన రైతుబిడ్డ అబ్బిరెడ్డి రామదాసు (1వ తరం) 1856లో ఈ వీరవిద్యకు అంకురార్పణ చేసి. తాను నేర్చుకున్న విద్యను ఎందరికో తర్ఫీదు ఇచ్చారు. ఈ విద్యని ప్రస్తుతం నేను(4వ తరం) వారసత్వంగా నేర్చుకుని అమెరికాలో ఉంటున్న ప్రతి సంవత్సరం దసరాకి వచ్చి వీర విద్య ప్రదర్శించి ఈ ఉత్సవాలు దిగ్విజయంగా కొనసాగిస్తున్నాను. ప్రస్తుతం 169వ వార్షికోత్సవ విజయదశమి ఉత్సవాలు అక్టోబర్ 12న ప్రదర్శింపబడతాయి. ఈ కార్యక్రమంలో మహిపాల వీధి పెద్దలు మరియు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైస్ మిల్లు సందర్శన

విశాలాంధ్ర - చాగల్లు: తూర్పుగోదావరి జిల్లా స్థానిక చాగల్లు విజయలక్ష్మి రైస్ మిల్లును శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ చినరాముడు సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వాటి ప్రక్రియ, విధి విధానాలు తెలియజేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దారు మెరికమ్మ. సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పూజలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం పక్కన వేచి ఉన్న శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి నవరాత్రుల్లో భాగంగా తొమ్మిదో రోజు పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని వివిధ రూపాలలో అందంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో లలితా సహస్రనామంనిర్వహించారు. శుక్రవారం అనివెళ్ళ వాణి సుబ్బలక్ష్మిచే వీణ కచేరి జరిగింది. ఈ కార్యక్రమం తాతపూడి పద్మ, గ్రంధి దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగినది

చిన్నారికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని మామిడాడ గ్రామానికి చెందిన మడికి ఎలిసమ్మ కుమార్తె చిన్నారికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా రూ.20 వేలు సహాయాన్ని అందజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా పేద కుటుంబంలోని ఆడపిల్లలకు వారి వివాహ సమయంలో ఫౌండేషన్ ద్వారా సహాయాన్ని అందిస్తున్నారు. దానిలో భాగంగా ఆ సహాయాన్ని ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి శుక్రవారం నూతన దంపతులకు ఆ చెక్కును అందించారు. పేద ఇంటి ఆడబిడ్డ పెళ్లి వివరాలు 9 రోజుల ముందు ఫౌండేషన్ కార్యాలయానికి తెలియజేస్తే సహాయాన్ని అందజేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రామారావుపేటలోని లైన్స్ క్లబ్‌హాల్‌లో శుక్రవారం లైన్స్ పూర్వపు జిల్లా గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇవివి ఈశ్వర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో 18 సంవత్సరాల నుంచి ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. బాదం బాలకృష్ణ ఈ శిబిరంలో తన పుట్టినరోజు సందర్భంగా 88వ సారి రక్తదానం చేసి రక్తదానం చేసిన వారం దరికీ స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా లైన్స్ పూర్వపు గవర్నర్ మాదిరెడ్డి బాబూజీ రావు, 2వ వైస్ డిస్టిక్ గవర్నర్ చిట్టిడి శ్రీనివాస్, క్లబ్ సెక్రెటరీ పివిఎస్ ఎన్ కుమార్, ట్రెజరర్ నేరెళ్ల మురళి, జివిఎల్ జగన్నాథరావు, జీవీఎస్ గాంధీజీ, పెదిరెడ్డి ఉమామహేశ్వరరావు, నూలు నాగలక్ష్మి, వడ్డది మూర్తి, మేడిశెట్టి వెంకటరమణ, పద్మ తులసి, మధురవాణి, ఉమాదేవి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారు పాస్‌పుస్తకం జాప్యంపై విచారణ

విశాలాంధ్ర - కాట్రేనికోన : ప్రజా సమస్యల పరిష్కార వేదిక పుణ్యమా అంటూ ఏళ్ళనాటి భూ సమస్య విచారణకు నోచుకుంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ స్పందనలో గత సోమవారం పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు జాప్యంపై కందికుప్ప శివారు బొజ్జ వారి పేటకు చెందిన బొజా విజయ ఫిర్యాదుపై కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో కాట్రేనికోన తహసీల్దార్ సురేష్ కుమార్ స్పందించి బాధితురాలను కార్యాలయానికి పిలిపించి విచారణ చేశారు. తను రెండు ఎకరాల భూమికి పట్టాదారు పాస్‌పుస్తకం రాకుండా కొందరు అడ్డుకుంటూ తనకు అన్యాయం చేస్తున్నారని విజయ వాపోయారు. అధికార, ధన బలం వల్ల తాను నిస్సహాయరాలుగా మిగిలిపోయి దయనీయ జీవితం గడుపుతున్నానని ఇకనైనా పాస్‌పుస్తకం ఇప్పించి న్యాయం చేయాలని ఆమె తహసీల్దార్‌ను కోరారు. కొత్తగా వచ్చిన డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్వోలను పిలిచి వెంటనే నోటీసులు జారీ చేసి డాక్యుమెంటు కలిగి ఉండి స్వాధీనంలో ఉన్న ఫిర్యాదుదారు విజయకు పాస్‌బుక్ జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని తహసీల్దార్ సూచించారు. రెండు నెలలులోగా పాసుపుస్తం మంజూరు చేస్తామని తహసీల్దార్ బాధితురాలైన విజయకు హామీ ఇచ్చారు. ఇన్నాళ్లకు తన పట్టాదారు పాసు పుస్తం సమస్యపై విచారణ చేసి పరిష్కరించే అధికారులు మండల రెవెన్యూ కార్యాలయానికి రావడం పట్ల బాధితురాలు సంతృప్తి వ్యక్తం చేస్తోంది.

నయనం ప్రధానం : ఇందిర

విశాలాంధ్ర - రాజానగరం,రంగంపేట : మానవుని శరీరంలో అన్ని భాగాల్లో నయనం ప్రధానమని రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేత్ర వైద్యాధికారి మర్రా ఇందిర అన్నారు. ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎ.లావణ్య ఆదేశాలు మేరకు రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ బి.వేణుశ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ కె.చిన్నారావు, డాక్టర్ కె.సంకీర్తన పర్యవేక్షణలో నేత్ర వైద్యాధికారి మర్రా ఇందిర అధ్యక్షతన జరిగిన ప్రపంచ దృష్టి దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర వైద్యాధికారి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన చిన్నారులు నుండి బడికి వెళ్ళే పిల్లల వరకు కంటి చూపు విషయంలో తల్లి పాత్ర ఎంతో కీలకమ న్నారు.చిన్నారులు,పెద్దలు, వృద్దులు ప్రతి ఏటా కంటి వైద్యులను సంప్రదించాలని కోరారు. సాధారణంగా వచ్చే శుక్లాన్ని శస్త్రచికిత్స ద్వారా పూర్తి స్థాయి చూపు పొందవచ్చని తెలిపారు. అలాగే ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం వేడుకలు నిర్వహించారు. తొలుత కళ్లపై దృష్టి పెడతాం, కళ్ళను ప్రేమిద్దాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.సి సిబ్బంది కె.జయమణి,రాజేశ్వరరావు, పిల్లి ప్రసాద్, హెచ్ వి నాగ లక్ష్మి పాల్గొన్నారు.

టీకేఎం అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ ప్రారంభం

రాజమండ్రి: టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈ రోజు అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేసింది. ఈ సందర్భంగా టికేయం సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ ప్రతినిధి శబరి మనోహార్ మాట్లాడుతూ ఇందులో ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజ్‌లు ఉన్నాయన్నారు. 2022లో విడుదల అయినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు. టొయోటా కిర్లోస్కర్ మోటార్ 2022లో విడుదల చేసినప్పటి నుండి , అర్బన్ క్రూయిజర్ హైరైడర్ స్థిరమైన మొబిలిటీని అందించడంలో టికెఎం యొక్క నిబద్ధతకు చిహ్నంగా ఉందన్నారు. అధిక కస్టమర్ సంతృప్తితో అపూర్వమైన ప్రజాదరణను పొందిందని, పెరుగుతున్న డిమాండ్ సానుకూల ఆదరణ తమ ఆఫర్‌లను నిరంతరం మెరుగుపరచడానికి ప్రోత్సహించాయన్నారు. ప్రత్యేకమైన టిజిఏ ప్యాకేజీని కలిగి ఉన్న అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయంతో తాము మా కస్టమర్‌లకు మరింత వ్యక్తిగతీకరించిన మరియు ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

భారీగా మద్యం ధరఖాస్తుల వెల్లువ

విశాలాంధ్ర – ఆలమూరు : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలంలోనున్న స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పోలీసు స్టేషన్ పరిధిలోనున్న 20 మద్యం దుకాణాలకు తుది గడువు ముగిసే శుక్రవారం రాత్రికి 427 మద్యం ధరఖాస్తులు అందాయి. తొలుత మందకోడిగా సాగిన దరఖాస్తుల ప్రక్రియ తరువాత వేగం పుంచుకుంది తొలి గడువు ముగిసే నాటికి 300 ధరఖాస్తులు రాగా రెండు రోజుల గడువు పొడిగింపుతో మరో 127 ధరఖాస్తులు వచ్చాయి. దీంతో కేవలం ధరఖాస్తు ఫీజు ద్వారానే స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో రూ.8.54 కోట్లు ఆదాయం లభించింది. రెండు రోజుల గడువు పొడిగింపు ద్వారా అందులో రూ .2.54 కోట్లు ఆదాయం లభించినట్లయ్యింది. ఆలమూరులో ఐదు దుకాణాలకు 139, కపిలేశ్వరపురంలో నాలుగు దుకాణాలకు 83, మండపేట రూరల్‌లో ఆరు దుకాణాలకు 123, మండపేట పట్టణంలో ఐదు దుకాణాలకు గాను 82 ధరఖాస్తులు అందినట్లు సీఐ ఐడీ నాగేశ్వరరావు తెలిపారు. సర్కిల్ పరిధిలో అత్యధికంగా ఆలమూరు మండలానికి, అతి తక్కువగా మండపేట పట్టణానికి ధరఖాస్తులు నమోదయ్యాయి.

14న విద్యారంగ సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ ముట్టడి

విశాలాంధ్ర – ఆలమూరు : ఈనెల 14న విద్యారంగ సమస్యలపై చెయ్యబోతున్న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చెయ్యాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షుడు గట్టి సురేష్ విద్యార్థులను కోరారు. ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా నాయకులు వెంకట్, వినయ్, భాను కార్తిక్, వినయ్ మణికంఠలతో కలిసి మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల శిథిలావస్థకు చేరుకుని విద్యార్థులకు ప్రాణహానిగా మారిందని, ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేద న్నారు. ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు, కళాశాల యాజమాన్యం బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారన్నారు. ఏఐఎస్ఎఫ్ వరుస పోరాటాలు ఫలితంగా కళాశాల స్థలం ఆక్రమణకు గురికాకుండా ప్రహరీ చుట్టూ సర్వే చేయించడం జరిగిందని, కొన్నేళ్ళ క్రితం నిర్మించిన ఆక్రమణ కట్టడాలు తొలగించి కళాశాలకి అప్పగించలేదన్నారు. కాలేజీ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా గడ్డి మొక్కలు మొలిచి, విష సర్పాలు సంచరి స్తున్నాయన్నారు. అసలు జిల్లాలో ప్రభుత్వ విద్యా శాఖ అధికారులు ఉంటున్నారా అని విమర్శిస్తూ ఇదేనా విద్యా ర్థులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అన్నారు. జిల్లా కలెక్టర్ వారికి ఏఐఎస్ఎఫ్ ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా ఇటువైపు కన్ను వెయ్యడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా కళాశాల భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతూ దీనిపై ఈనెల 14న అమలాపురం కలెక్టరేట్ వద్ద ఏఐఎస్ఎఫ్ పెద్ద ఎత్తున వందలాది విద్యార్థులతో కలెక్టరేట్ ముట్టడిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆడపిల్లల భద్రత ...అందరి బాధ్యత : ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : ఆడపిల్లలు కేవలం ఉపాధ్యాయులు ,డాక్టర్లు ఇంజనీర్లుగా మాత్రమే కాకుండా పోలీసు,ఆర్మీ,స్పోర్ట్స్ తదితర అన్ని రంగాల్లో ముందుం డాలని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ పేర్కొన్నారు. జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వట్లూరు, టీటీడీసీలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ,జాయింట్ కలెక్టర్ పి .ధాత్రి రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బాలికల సంరక్షణకు పాటుపడతామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి. కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ఆడపిల్లలు కేవలం కొన్ని రంగాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఉన్నత విద్యా అవకాశాలను అందుపుచ్చుకొని ఐఏఎస్, ఐపీఎస్ , ఆర్మీ, స్పోర్ట్స్ తదితర అన్ని రంగాల్లో పురోగతి సాధించాలన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఎవరు ఎంచుకోనటువంటి రంగాన్ని ఎంచు కున్న కిరణ్ బేడీ ఐపీఎస్‌లో దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యా తలను సంపాదిం చుకున్నారన్నారు. కష్టతరమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని దానిలో ప్రావీణ్యత సంపాదిం చుకుంటే మీకు దానంతట అదే గుర్తింపు లభిస్తుందన్నారు. బాలికలకు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సదుపాయాలు, సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఒక్క బాలిక కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలికలు విద్యలో ముందంజలో ఉన్నారన టానికి నూజివీడులో ఉన్న ట్రిపుల్ ఐటీ నిదర్శనమన్నారు. అక్కడ 70 శాతం మంది బాలికలు చదువుకుం టున్నారన్నారు. ఆడపిల్లలకు ఏదైనా సమస్య ఎదురైన సమయంలో 1098, మరియు 100 ఫోన్ నెంబర్లకు తెలియజేయాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి .ధాత్రి రెడ్డి మాట్లాడుతూ బాలికలకు సామాజికంగా, ఆర్థికంగా ,మానసికంగా భరోసానివ్వాలన్నారు. బాలికల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం తరపున వారికి పూర్తి సహకారాన్ని అందిస్తామన్నారు. మహిళలకు అవకాశం ఇస్తే అద్భుతాలు చేసి చూపిస్తారని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం బేటి బచావో ..బేటి పడావో అన్న నినాదంతో విభిన్న కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ప్రతిభావం తులుగా ఉన్న నాయకుల వేషధారణలో పలువురు బాలికలు అందరినీ ఆకర్షించారు. అనంతరం జిల్లాలో ఉన్న బాలికలు జాతీయ స్థాయిలో వారి వారి ప్రతిభను కనపరచి వివిధ రంగాల్లో జాతీయస్థాయిలో అవార్డులు పొందిన బాలికలు అందరికీ మెరిటోరియస్ సర్టిఫికెట్స్‌ను అందజేశారు. అంతర్జాతీయ బాలిక దినోత్స వం పురస్కరించుకుని నిర్వహించిన వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన తొమ్మిది మంది బాలికలకు సర్టిఫికెట్స్ ని అందజేశారు డిఆర్ డివ పిడి ఆర్. విజయ రాజు, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి ,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్ఎస్ కృపావరం తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

విశాలాంధ్ర – కాకినాడ : త్వరలో జరగనున్న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికల నిమిత్తం కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు కొండబాబు శుక్రవారం జగన్నాధపురం తన క్యాంపు కార్యాలయంలో క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాలా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీచేసే కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో నెగ్గించేందుకు కూటమి శ్రేణులు కృషి చేయాలని, కూటమి శ్రేణులు ప్రతి ఒక్కరు గ్రాడ్యుయేట్స్ ఓటర్ నమోదు కార్యక్రమాని బాధ్యతగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, రాఖ రహీమ్, ఒమ్మి బాలాజీ, వెంకటరమణ పంతాది రాజు, తదితరులు పాల్గొన్నారు.

మహిషాసురమర్దనిగా భువనేశ్వరి అమ్మవారు

విశాలాంధ్ర – పెద్దాపురం : శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మహర్నవమి పురస్కరించుకుని పెద్దాపురం వర్తుల వారి వీధిలో వేంచేసిన శ్రీభువనేశ్వరి పీఠంలో భువనేశ్వరి అమ్మవారు శుక్రవారం మహిషాసురమర్దనీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పీఠాధిపతి చింతా గోపిశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో ఉదయం నుంచి పీఠంలో విఘ్నేశ్వర పూజ, మండప ఆరాధన, సహస్రనామ కుంకుమ పూజ, అమ్మవారికి అభిషేకాలు, నవచండీ పారాయణం, శ్రీచక్రార్చన, చండీ హోమం మంత్ర పుష్పం, దర్బారు సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా గోపిశర్మ సిద్ధాంతి మాట్లాడుతూ 12వ తేదీ దశమి రోజున పలువురు దంపతులచే పూర్ణాహుతితో పాటు సాయంత్రం జమ్మిచెట్టుకు పూజ నిర్వహిం చడం జరుగుతుందన్నారు.

మహిషాసురమర్దిని అవతారంలో మరిడమ్మ, నూకాలమ్మ అమ్మవార్లు

కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మరిడమ్మ, కాండ్రకోట నూకాలమ్మ వార్లు శుక్రవారం మహిషాసుర మర్దనీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా ఆలయ ఈఓలు విజయలక్ష్మి, సౌజన్యల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

వరద బాధితులకు అపన్న హస్తంలో తొలివరసలో జిల్లా...

విశాలాంధ్ర భీమవరం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కొనసాగిన వరద సహాయక చర్యలకు అండదండలు అందించటంలో పశ్చిమగోదావరి జిల్లా ప్రజలు మేమున్నామంటూ తొలి వరుసలో నిలిచారు. ప్రభుత్వాధినేత పిలుపు మేరకు సేకరించిన విరాళాల మొత్తం రూ. 1కోటి 17 లక్షల 75వేల 351లను శుక్రవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడికి అందించారు. ముఖ్యమంత్రి మార్గనిర్దేశకత్వంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి కలెక్టర్ ఈ సందర్భంగా సిఎంకు వివరించారు. యువతకు ఉపాధి కల్పన దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వరదల వేళ జిల్లా నుండి వారం రోజుల పాటు స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థలు, ప్రజల అండదండలతో లక్షలాది రూపాయల విలువ కలిగిన ఆహార పదార్థాలను ప్రత్యేక వాహనాల ద్వారా విజయవాడ తరలించామన్నారు. పరిస్థితులు చక్కబడిన తర్వాత వరద బాధితులకు నిత్యవసరాలు, దుస్తులు, తదితర అవసరాలకు ఆర్థిక ప్రయోజనం అందచేయలన్న సిఎం పిలుపు మేరకు, అన్ని వర్గాల ప్రజలను ప్రోత్సహించి విరాళాలు సేకరించామని తెలిపారు. ఈ క్రమంలో మంచి పనితీరును ప్రదర్శిస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు కలెక్టర్ చదలవాడ నాగరాణిని అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగా సిఎం సూచించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ప్రభుత్వ కార్యక్రమాలలో డ్రోన్ సేవలను వినియోగించుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా హస్తకళా నైపుణ్యంతో తీర్చిదిద్దిన చంద్రబాబు చిత్రాన్ని బహుకరించారు.

విరాళాల వెల్లువ ఇలా...

భీమవరం బివి రాజు విద్యాసంస్థలు అత్యధికంగా రూ. 25 లక్షలు, ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్ రూ.11,76 904, రెవెన్యూ ఉద్యోగులు రూ.7,62,039 విరాళాన్ని అందించి గొప్పతనాన్ని చాటుకున్నారు. రైతులకు అండగా నిలిచే సహకార సంఘాలు రూ.6,05,053, స్వామి వివేకానంద సేవాసమితి, శ్రీ గోపికృష్ణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, భీమవరం హాస్పిటల్స్ యాజమాన్యం రూ.5 లక్షలు చొప్పున అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. మిలటరీ అసోసియేషన్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన సమాఖ్య సంఘం, మోహన్ పెట్రోల్ బంక్ యజమాన్యం, చిన్నారులు వారు దాచుకున్న మొత్తాన్ని అందజేయడం, ఇలా ఒకరు, ఇద్దరు కాదు వేలాదిమంది వారి అపన్న హస్తం అందించారు. గొల్లలకోడేరు కు చెందిన సుమారు 80 సంవత్సరాల వయవృద్ధురాలు దాట్ల పరిపూర్ణావతి స్వయంగా జిల్లా కలెక్టర్ ను కలిసి పదివేల రూపాయలు అందించడంలో ఆమె ఔదార్యం వెలకట్టలేనిదిగా నిలిచింది.